Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

8 Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 178 | Tuesday : 23.06.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :178 | మంగళవారం 24 జూన్ 2025 | వెల : 3 | పేజీలు : 4



WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్ : 9440815774




## ఉగ్ర మూకలకు వణుకు పుట్టించడంలో ఆపరేషన్ సిందూర్ సక్సెస్

- సైన్యం చేపట్టిన ఆపరేషన్ అన్ని లక్ష్యాలనూ సాధించింది
- ఇది వికసిత్ భారత్ దార్శనికతకు ఓ కర్మగ్రంథంగా మారుతుంది
- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



## ఇరాన్ ఎఫెక్ట్.. భారత్‌కు గ్యాస్ సిలిండర్ టెన్షన్!

- దేశీయ అవసరాలకు మన వద్ద 15-16 రోజుల వరకే రిజర్వ్‌లు ఉన్నట్టు సమాచారం.
- హర్మ్యూజ్ జల సంధి మూత పడితే భారత్‌కు ఎల్‌పీజీ స్ట్రోక్ తగిలే ప్రమాదం
- వంట గ్యాస్ సరఫరాకు ఆటంకం కలిగే అవకాశముంది.
- దేశంలో 60 శాతం గ్యాస్ దిగుమతుల ద్వారానే వస్తోంది.



## రెండేళ్లుగా 'పహల్గామ్' ముష్కరులు యాక్టివ్?

- భారత భద్రతా దళాలపై జరిగిన మూడు ప్రధాన దాడులలో పాల్గొన్నారనే అనుమానాలు
- పహల్గామ్ దాడి వెనుక ఉన్న ఉగ్రవాదుల జాడను భద్రతా సంస్థలు సేకరించాయి.
- 2023 ప్రారంభం నుండి జమ్ముకశ్మీర్ అంతటా తమ కార్యకలాపాలు

## డబుల్ ఇంజిన్ సర్కారు ఎలా ఉంటుందో

# చూపించాం

- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు
- స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా పెట్టుకున్నాం
- మూడు పార్టీలు కలిసి అధికారంలో ఉన్నా ఎలాంటి సమస్య రాలేదు
- ఎన్ని ఇబ్బందులు ఉన్నా చెప్పిన మాట నిలబెట్టుకుంటాం
- సుపరిపాలన అందించేందుకు అధికారులు కూడా కలిసి రావాలి
- వైకాపా ప్రభుత్వ విధానాలతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయింది



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

డబుల్ ఇంజిన్ సర్కారు అధికారంలో ఉంటే ఎలా ఉంటుందో చూపించామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా పెట్టుకున్నామన్న ఆయన.. అన్నీ చేసేశామని చెప్పట్లేదని, ఊహించిన దానికంటే ఎక్కువే చేశామని తెలిపారు. ఏడాది పాలన సందర్భంగా అమరావతిలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం పదవి తనకు కొత్తకాదని.. నాలుగుసార్లు సీఎం అయినట్లు గుర్తు చేశారు. ప్రతిసారీ సమర్థంగా పరిపాలించి సుపరిపాలన అందించానన్నారు. "మూడు పార్టీలు కలిసి అధికారంలో ఉన్నా ఎలాంటి సమస్య రాలేదు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా చెప్పిన మాట నిలబెట్టుకుంటాం. సుపరిపాలన అందించేందుకు అధికారులు కూడా కలిసి రావాలి. వైకాపా ప్రభుత్వ విధానాలతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయింది. మూడు రాజధానుల నమూనాతో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడింది. మూడు ముక్కలాటతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు.

- మిగతా3లో



## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి

# తీసుకెళ్తే బాధ్యత నాయకులదే

- జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి
- "రాజ్యాంగ పరిరక్షణకు జై సంవిధాన్ కార్యక్రమంపై అవగాహన పెంచాలి
- ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్

## రంగుల పిచ్చితో మొత్తం విద్యావ్యవస్థను నాశనం చేశారు



- సుపరిపాలనలో తొలి అడుగు వేశాం
- విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్
- పాలనలో ప్రభుత్వ ఉద్యోగస్తుల సహకారం ఎంతో అవసరం
- ఉద్యోగస్థులు తలుచుకుంటే స్వర్ణాంధ్ర ఖచ్చితంగా సాధ్యం అవుతుంది
- గత వైసీపీ పాలకుల అహంకారం, అరాచకంతో 151సీట్లు 11కే పరిమితం అయ్యాయి

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

సుపరిపాలనలో తొలి అడుగు వేశామని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. పాలనలో ప్రభుత్వ ఉద్యోగస్తుల సహకారం ఎంతో అవసరమని చెప్పారు. ప్రభుత్వ అధికారులు కూడా ప్రజలకు మరింత దగ్గర అవ్వాలని సూచించారు. చాలా సమస్యలతో ప్రజలు అధికారుల దగ్గరకు వస్తారని.. వారిని ఆప్యాయంగా పలకరించి సమస్యల పరిష్కారం

- మిగతా3లో



## 'రహస్య' చేతుల్లో.. ఖమేనీ భద్రత!

- ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీకి.. ఎవరికీ తెలియని అత్యంత రహస్య, ఉన్నతస్థాయి విభాగం భద్రత కల్పిస్తున్నట్లు సమాచారం.
- ఇజ్రాయెల్ నిఘావర్గాలు ఇప్పటికే తమ ప్రభుత్వంలోని వివిధ స్థాయుల్లోకి చొరబడినట్లు ఇరాన్ అనుమానిస్తోంది.
- "ఇటువంటి పరిస్థితుల్లో శత్రువులకు ఎలాంటి అవకాశం లేకుండా ఉంచేందుకు.. ఎవరికీ తెలియని విభాగం ఆయన భద్రత బాధ్యతలు నిర్వహిస్తోంది.

## స్థానిక సంస్థల ఎన్నికలపై

# తీర్పు రిజర్వ్

- గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామన్న ప్రభుత్వం.. ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదన్న కోర్టు
- కొంత సమయం కావాలని కోరిన ప్రభుత్వం
- ప్రభుత్వం తమ ప్రక్రియ పూర్తి చేస్తే తాము ఎన్నికల నిర్వహణకు ముందుకెళతామని ఈసీ స్పష్టం
- ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎన్నికల కమిషన్ కోర్టుకు విన్నపం




**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. జూన్ 23, 2025న జరిగిన విచారణలో పిటిషనర్లతో పాటు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం తమ వాదనలు వినిపించింది. దీనిలో భాగంగా ఎన్ని రోజుల్లో ఎన్నికల నిర్వహిస్తారో చెప్పాలని హైకోర్టు

- మిగతా3లో




- ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మృతి చెందటంతో జూబ్లీహిల్స్ స్థానానికి బైపోల్
- ఈ స్థానాన్ని తిరిగి నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్
- మరోవైపు కాంగ్రెస్, బీజేపీలు కూడా పాగా వేసే దిశగా కసరత్తు
- ఇప్పటికే రాజకీయాలు రసవత్తరంగా సాగుతుండగా.. ఈ బైపోల్ తో మరో లెవల్ కి వెళ్లే అవకాశం

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక

# ప్రధాన పార్టీల కసరత్తు!



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

రాష్ట్రంలో మరోసారి ఉపఎన్నిక రాబోతుంది. ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మృతి చెందటంతో జూబ్లీహిల్స్ స్థానానికి బైపోల్ రానుంది. అయితే ఈ స్థానాన్ని తిరిగి నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ చూస్తుండగా? మరోవైపు కాంగ్రెస్, బీజేపీలు కూడా పాగా వేసే దిశగా కసరత్తు చేసే పనిలో పడుతున్నాయి. రాష్ట్రంలో మరోసారి ఉపఎన్నిక రాబోతుంది. ఇప్పటికే రాజకీయాలు రసవత్తరంగా సాగుతుండగా.. ఈ బైపోల్ తో మరో లెవల్ కి వెళ్లే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ సర్కార్ పై తీవ్రస్థాయిలో వ్యతిరేకత ఉందని బీఆర్ఎస్ చెబుతుంటే? అలాంటి పరిస్థితే లేదంటోంది కాంగ్రెస్. ఇదే టైమ్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ లను టార్గెట్ చేస్తూ బీజేపీ నేతలు వాయిస్ పెంచుతున్నారు. ఇలాంటి పరిస్థితుల మధ్య గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎవరు పైచేయి సాధిస్తారనేది ఆసక్తికరంగా మారింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీఆర్ఎస్ సత్తా చాటిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి మాగంటి గోపినాథ్ విజయం సాధించారు. అయితే అనారోగ్యంతో ఆయన ఇటీవలే మృతి చెందారు. దీంతో ఈస్థానానికి ఉపఎన్నిక రావటం ఖాయమైపోయింది. రాబోయే రోజుల్లో ఎన్నికలు జరిపేందుకు ఎన్నికల సంఘం

- మిగతా3లో

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143



# విద్యార్థులకు విద్యార్థిమిత్ర కిట్లు పంపిణీ



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 23:**
కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు మోడల్ కాలనీలో సోమవారం విద్యార్థులకు విద్యార్థిమిత్ర కిట్లను టీడీపీ రాష్ట్ర మెజార్టీ విభాగ కార్యదర్శి గని, వార్డు పార్టీ అధ్యక్షులు అల్లా బగష్ తదితరులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి ఉన్నత లక్షాలతో ముందుకు సాగాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అస్లం, అంజేద్, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

### డిగ్రీ మూడవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో

# కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 23:**
ఎస్వి యూనివర్సిటీ విడుదల చేసిన మూడవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల చైర్పర్సన్ శాంతా నాగరాజ్ తెలిపారు. బీ.కాం సిఇఆర్ నందు ఎండి. అజిజునిస - 9.08 పాయింట్స్,వి. దివ్యశ్రీ - 9.05 పాయింట్స్ బిబిఏలో ఆర్.దేవవర్ధిని 8.86 పాయింట్స్, సి.హేమలత - 8.86 పాయింట్ల 6. ము వశ్రీ - 8.52పాయింట్స్ బి ఎస్ సి( సి ఎస్) నందు ఎస్. మాదవి - 8.58 పాయింట్స్ జె. భరత్ - 8.37 పాయింట్స్ బి ఎస్ సి (సి హెచ్ఇ )లో 4.గీతిక - 8.58 పాయింట్స్ ఎం.స్వర్ణ - 8.08 పాయింట్స్, బిసిఎ నందు కె.సంధ్య - 8.55 పాయింట్స్ ఎం. ధరణి - 8.36పాయింట్స్, వి. హేమలత - 8:36 పాయింట్స్ మార్కులతో కళాశాలలో మొదటి స్థానంలో ర్యాంకులు సాధించారని తెలిపారు. అదేవిధంగా అడ్వాన్స డ్ అకౌంటింగ్ నందు 4గురు విద్యార్థులు 10కి10పాయింట్స్, ఒక విద్యార్థి మ్యాథ్స్ నందు 10కి 10 పాయింట్స్ సాధించారు. ఈ అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యా ర్థులను కళాశాల చైర్ పర్సన్ శాంతానాగరాజ్, వైస్ చార్మిన్ సాగరాజా, ప్రిన్సిపాల్ సుధా రాణి అభినందించారు. ఈ కార్యక్రమంలోఅద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు పరిష్కార వేదిక




**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 23:**
చిత్తూరుజిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పి ఆపరేషన్స్, అడ్మిన్ ఇంచార్జ్ ఎస్.ఆర్.రాజశేఖర రాజు, పలమనేరు డి.ఎస్పీ దేగల ప్రభాకర్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్య క్రమాన్ని సోమవారం జిల్లా ఎఆర్ పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, ప్రజల నుండి 33 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం లేకుండా, వాటిని సమర్ధవంతంగా తీర్చాలంటూ, అడిషనల్ ఎస్పీ అధికా రులను ఆదేశించారు. ఫిర్యాదుదారులు జిల్లా నలుమూలలనుంచి వచ్చి, అడిషన ల్ ఎస్పీ ని,డి.ఎస్పీని కలిసితమ సమస్యలను వినిపించారు.ఫిర్యాదులకు స్పందిస్తూ,బాధితులఎదుటే వీడియోకాన్ఫరెన్స్, సెల్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేయడంజరిగింది. ఈ కార్యక్రమంలో మొత్తం 33 ఫిర్యాదులు అందాయి,వాటి వివరాలు. కుటుంభ తగాదాలు7, వేదింపు ల3,ఇంటి తగాదాలు 4,భూ తగాదాలు 12, డబ్బుతగాదాలు 5, దారి తగాదాలు 2. ఫిర్యాదులన్నిం టిపై చట్టపరమైన విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా సమస్యలు పరిష్కరించాలంటూ స్పష్టం చేశారు.

# 'ప్రెస్', 'పోలీస్' స్టిక్కర్‌లపై స్పెషల్ డ్రైవ్..!!

**సంబంధంలేని వారు స్టిక్కర్లు వినియోగిస్తే చర్యలు..**
**అనధికారికంగా సైరన్లు వినియోగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం..**
**జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు, ఐ.పి.ఎస్**



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 23:**
చిత్తూరు జిల్లాలో కొందరు జర్నలిస్టులు, పోలీసులు కాకున్నా తమ వాహనాలపై 'ప్రెస్', 'పోలీస్' అని స్టిక్కర్లు అతికించుకుని తిరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు, హెచ్చరించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ పత్రికా ప్రకటన విడుదల చేశారు. 'ప్రెస్', 'పోలీస్' విధులతో సంబంధం లేనివారు వాహనాలపై స్టిక్కర్లను అతికించు కోవడం చట్ట వ్యతిరేక మని ఎస్పీ తెలిపారు.సంబంధిత గుర్తింపు కార్డులు లేకుండా తిరిగేవారి వాహనాల ను స్పెషల్ డ్రైవ్ చేపట్టి తనిఖీ చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అలాగే, కొందరు అనధికారికంగా వాహనాలకు సైరన్లు బిగించి ధ్వని కాలుష్యానికి, తోటి వాహనదారులకు ఇబ్బంది. కలిగిస్తున్నట్లు తెలిసిందని, అలాంటి వాహనాలను తనిఖీలలో గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# బుజ్జమ్మ మృతికి జర్నలిస్టుల నివాళులు

**వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 23:**



నాగాలాపురం ఈనాడు సీనియర్ పాత్రికేయుడు కృష్ణారెడ్డి మాతృమూర్తి బుజ్జమ్మ పరమపదించిన సమాచారంఅందుకున్న. వరదయ్య పాలెంకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ కిన్నెర ఉమామహేష్, డీవీఎంసీ మెంబెర్ జర్నలిస్ట్ గుత్తి త్యాగరాజు, సత్యవేడు ఈనాడు కుమార్‌లు, బుజ్జమ్మ భౌతికకాయానికి నివాళులు అర్పించి, పుష్పాంజలి ఘటించారు. కృష్ణారెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు.

### కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుకు

# ముక్కంటి తీర్థ ప్రసాదాలు అందజేసిన రంగినేని, నాగమల్లి

**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 23:**



శ్రీకాళహస్తి కేంద్ర విమానయానశాఖ మంత్రికింజారపు రామ్మోహన్‌నాయుడును సోమవారం టీడీపీనాయకులు శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగినేని చెంచయ్యనాయుడు, టిడిపి యువనేత మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ విజయవాడలోని సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కేంద్రమంత్రిని ఘనగాసత్కరించి ముక్కంటి తీర్థప్ర సాదాలను అందజేశారు. నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి తో చర్చించారు.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు

**శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను పూర్తి చేసిన నరేంద్ర మోదీ**



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 23:**
శ్రీకాళహస్తి ఎన్.వి.ఎస్ కళ్యాణమండపం నందు శ్రీకాళహస్తిరూరల్ మండలం, శ్రీకాళహస్తి పట్టణం, తొట్టంబేడు మండలాల కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో నరేంద్రమోడీ 11సంవత్సరాల సుపరిపాలనలో అందించిన సంక్షేమపథకాలను గురించి, జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి కార్యక్రమాలను బిజెపినేత రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీపార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, అసెంబ్లీకో కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి మరియు మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రప్ప, కండ్రిగ ఉమా ఆధ్వ ర్యంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలువేసి పుష్పాలతోఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ మాట్లాడుతూ దేశం కోసం ఆయన చేసిన సేవల్ని కొనియాడారు. దేశం కోసం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగం మరువలేనిదని అన్నారు. ఒకే ప్రధాని ఒకే జెండా ఒకే చట్టం అనే నినాదంతో జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్ దేశం కోసం తన తృణ ప్రాయంగా ప్రాణాలర్పించారని, జమ్మూ కశ్మీర్ స్వయంప్రతిపత్తి ఆర్టిక ల్-370 ను రద్దు కోసం అవిశ్రాంతంగా పోరాడిన ఘనత జన సంఘ్వ్యవస్థాపకుడు శ్యామప్రసాద్ ముఖర్జీకే దక్కుతుందని గుర్తుచేశారు. శ్యామ ప్రసాద్ బాటలో నడుస్తూ ప్రధాని నరేంద్ర మోదీ ఆర్టికల్ 370ని రద్దు చేయడంలో సఫలం అయ్యారన్నారు. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు అను గుణంగా ప్రధాని నరేంద్రమోడీ ప్రజారంజికంగా పరిపాల కొనసాగిస్తున్నారని తెలియజేశారు.భారత దేశాన్ని 2047 కి ప్రపంచంలోనే అత్యంత అగ్రగామి దేశంగా నిర్మించే దిశగా వికసిత భారత్ సంకల్ప సుపరిపాలన కోసం నరేంద్ర మోడీ అడు గులు వేస్తున్నారని కోలా ఆనంద్ వెల్లడించారు. కావున శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిస్తూ ప్రతి ఒక్కరూ దేశం కోసం, ధర్మం కోసం, హిందూత్వం కోసం కృషి చేయాలని కోలా ఆనంద్ కోరడమైనది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లామాజీ అధ్యక్షులు చంద్రప్ప, రాష్ట్ర సభ్యులు కండ్రిగ ఉమ, రాష్ట్ర మహిళామోర్చా సెక్రటరీ శైలజ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, ప్రజ్ఞశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి పట్టు వస్త్రాలు సారి సమర్పించిన జ్యోతిష్యులు డాక్టర్ చక్రధర సిద్ధాంతి



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 23:**
నమో నమః సోమవారం రోజు తెలంగాణ రాష్ట్రం వరంగల్ పట్టణంలో వెలసి ఉన్నటువంటి శ్రీ భద్రకాళి అమ్మవారి యొక్క దేవస్థానానికి దైవాజ్ఞరత్న ప్రముఖ జ్యోతిష్యులు డాక్టర్ చక్రధర సిద్ధాంతి రాష్ట్ర నంది అవార్డు గ్రహీత సోమవారం రోజు అమ్మవారికి పట్టు వస్త్రాలు సారి సమర్పించడం జరిగింది. అనంతరం ఆలయకార్యనిర్వాహకులు సిద్ధాంతి సమర్పించినటువంటి పట్టు వస్త్రాలని అమ్మవారికి అలంకరించి సాధారణంగా సిద్ధాంతికి దర్శనము మరియు అమ్మ వారి యొక్కతీర్థప్రసాదాలు అంద జేసినడం జరిగింది. ఈ సందర్భంగా చక్రధర సిద్ధాంత మాట్లా డుతూ వారాహి నవ రాత్రుల సందర్భంగా అత్యంత శక్తివంత మైనటు వంటి దేవత భద్రకాళి అమ్మవారు కోరిన కోరికలు తీర్చే జగత్ జనని అని దేశంలో ఉన్నటువంటి శక్తి పీఠాలలో సమా నమైనటువంటి శక్తి కలిగినటువంటి దేవాలయం అని వారు మీడియా వివరించడం జరిగింది.

### శ్యామ ప్రసాద్ వర్ధంతి సందర్భంగా

# ఘన నివాళులు అర్పించిన డాక్టర్ చంద్రప్ప



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 23:**
శ్రీకాళహస్తి శ్రీ రామ్ నగర్ కాలనీ పోలింగ్ బూత్ నందు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిక ఉమ ఆధ్వర్యంలో జనసంఘ వ్యవస్థాపకులు కీ.శే డాక్టర్ శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప విచ్చేసి దివంగత శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి,107,109, 110 పోలింగ్ బూత్ అధ్యక్షులు, బిజెపి, నాయకులు,కార్యకర్తలతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా కార్యకర్త లను ఉద్దేశించి కండ్రిగ ఉమా, చంద్రప్ప మాట్లాడుతూ ఒకే దేశం ఒకే రాజ్యాంగం అని ఆయన సిద్ధాంతం భారతదేశ ఐక్యత,సమగ్రతకు పునాది అని ముఖర్జీ ఉన్నత భావాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు ఉమా సింగ్, ప్రియాంక, అరుణ, జ్యోతి, లత, నిరోషా, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఆళ్ల కుప్పం వద్ద రోడ్డు ప్రమాదం



**గంగవరం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 23:**
చెన్నై బెంగళూరు హైవే పై రోడ్డు ప్రమాదం గంగవరం పోలీసులు ఇచ్చిన సమాచారం గంగవరం మండలం అల్లకుప్పం గ్రామం వద్ద బెంగళూరు నుండి తిరుపతికి వెళ్తున్న కర్ణాటక రాష్ట్రం కు చెందిన శ్రీనివాస పుర ఆర్టీసీ డిపో కు చెందిన KA 40 F 1456 గల బస్సు డ్రైవర్ అతివేగం నిర్లక్ష్యం వల్ల ముందు వెళుతున్న KA 40 F 1456 Boxer ద్విచక్ర వాహనము ను ఢి కొనగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న బైరెడ్డిపల్లి మండలం లక్కనపల్లి గ్రామానికి చెందిన హరి వయస్సు 48 సంవత్సరాలు వ్యక్తి బస్సు కిందపడి అక్కడికక్కడే చనిపోయినాడు.

# పంచాయతీ అభివృద్ధికి సహకరించండి



**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 23:**
అన్నమయ్య జిల్లా పీలేరు పంచాయతీ అభివృద్ధికి ఉద్యోగులుసిబ్బంది. కార్మికులు సహకారం అందించాలని రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, పంచాయతీ అభివృద్ధి కమిటీ సభ్యులు కోటపల్లి బాబు రెడ్డి అన్నారు. పంచాయతీకార్యాలయంలో టిడిపిమండలపార్టీ అధ్యక్షులు వారణాసి శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ పరిధిలో పని చేస్తున్న ఉద్యోగులు కార్మికులు సమన్వ యంతో వ్యవహరించి పంచాయతీ అభి వృద్ధికి సహకారం అందించాలన్నారు. 100% పన్నులు వసూలు చేసి అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని ఆయన పిలు పునిచ్చారు. క్రమంతప్పకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలునిర్వహించి పట్టణాన్ని ఆద ర్శపంచాయతీగా ఈ చిదిద్దుకోవాలని పారిశుద్ధి కార్మికులకు ఆయన విజ్ఞప్తి చేశారు.పంచాయతీలో పనిచేస్తున్న ఎల క్ట్రీషన్‌లు ఎక్కడైనా వీధి దీపాలు వెలగ లేదంటే స్పందించి మరమ్మతులు చేపట్టాలని ఆయన సూచించారు. పంచాయతీ పరిధిలో అవసరానికి మించి పని చేస్తున్న ఉద్యోగులు కార్మికులు ఎంతమంది ఉన్నారో సమాచారం ఇవ్వాలని ఇన్చార్జి కార్య దర్శి లతీఫ్ ఖాన్కు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలోవ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి, పీలేరు ఆర్టీసీ డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి. జడ్పిటిసి మాజీ సభ్యులు మల్లెల రెడ్డి భాష, పీలేరు పట్టణ అధ్యక్షులు సురేష్ కుమార్ రెడ్డి పోలిశెట్టి సురేంద్ర, తెలుగు దేశం పార్టీసీనియర్ నాయకులు జై చంద్రా రెడ్డి,షామియానా జయన్న తెలుగుయువత పీలేరు నియోజకవర్గ అధికార ప్రతినిధి స్పోర్ట్స్ మల్లి, పీలేరు మండల తెలుగు యువత అధ్యక్షులు షేక్ రియాజ్, పీలేరు నియోజకవర్గ బీసీ అధ్యక్షులు వసంతల రాజా,యువ నాయకులు గుర్రం నరేష్ కుమార్ రెడ్డి, అత్తార్ చాన్ భాష, ఖాజా పీర్, షోఖత్ రైతు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రెడ్డి ముని, అబ్బవరం సురేష్, నౌలాక్, షమ,పంచాయతీ కార్యాలయ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


# ఎస్.వి.యు డిగ్రీ పరీక్షా ఫలితాలలో ఎం.వి.ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థుల జయకేతనం



**గంగవరం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 23:**
గంగవరం మండలం, సాయి నగర్ పలమనేరు నందు ఎం.వి.ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు సోమవారం రోజు వెలువడిన శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటి మూడవ సెమిస్టర్ పరీక్షా ఫలితాల నందు పలమనేరు పట్టణంలో అత్యధిక మార్కులు సాధించారు. బీకాం (సి ఎ) నందు ఎస్. హుజైఫా సుల్తానా 9.30 యు. నజీరా 9.17, ఎస్.ఐమాన్ ఫాతీమా 9.13, బిఎసి నందు ఎ. హిమ బిందు 9.10, ఎన్.లయ 8.95 ఎస్. అర్షియా సుల్తాన 8.82 బి బి ఏ నందు ఎస్. హరిక్రిష్ణ 8.68, పీ. హారతి 8.11, కె. కావ్య శ్రీ 8.07, బి ఎస్ సి నందు పి.మేనక 850, కె.శైలజ 8.23కె.మేనక 8.20 జిపిఏ లతో పలమనేరుపట్టణంలోనే అత్యుత్తమ ఫలితాలను సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, మార్కులసాధనకు కారణమైన అధ్యాపక బృందాన్ని ఎం.వి.ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి సుధ కరెస్పాండెంట్ ఎం వి ఆర్ రెడ్డి అభినందించారు.

# డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 23:**



సోమవారం రోజు 23వ తేదీ అఖండ భారత్ కోసం ప్రాణాలర్పించిన మహోన్నత నాయ కుడు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా వెదురుకుప్పం మండలంలోని బిజెపిపార్టీ కార్యాలయంలో డాక్టర్ శ్యాంప్ర సాద్ ముఖర్జీ వర్ధంతిని వెదురుకుప్పం మండల అధ్యక్షులు అశోక్‌రెడ్డి వారి అధ్యక్ష తన ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి వెదురుకుప్పం మండల యువ మోక్ష అధ్యక్షులు రామకృష్ణారెడ్డి స్టేట్ పార్టీ కన్వీనర్ హను ఎక్స్మంత్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి,దామోదర్ రెడ్డి, సీనియర్ కార్యకర్తలు హాజరై శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించడం జరిగింది.

### పుంగనూరు నియోజకవర్గం శాసనసభ్యులు

# రైతుల గురించి మాట్లాడిన తీరు హాస్యాస్పదం

**టిడిపి నాయకులు మధు సుధన్ రాయల్**



**పుంగనూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 23:**
గత ప్రభుత్వ పరిపాలనలో పుంగనూరు నియోజకవర్గంలోని నేతిగుట్లపల్లి, ఆవుల పల్లె రిజర్వాయర్ లోభూములు కోల్పో యిన రైతులకు నష్టపరిహారం కట్టివకుం డా ప్రాజెక్టు పనులు చేపట్టిన ఘనత వైఎ స్సార్ సిపి ప్రభుత్వం కదా.. శాసనసభ్యులు మామిడిరైతుల నష్టపరిహారం గురించి మాట్లాడారు.అదే మామిడి రైతులకు మీకు సొంతంగా ఉన్న పల్పి ఫ్యాక్టరీ లలో ప్రభుత్వం ప్రకటించిన 8రూ. ధరతో కలిపి మీరు మరో 2రూ.చేర్చి ఎందుకు ఇవ్వకూ డదని ప్రశ్నించారు. రైతుల భూమికి గిట్టు బాటు ధర ఈ యెడు లేకపోయినా మరో యెడు అయినా పంట వేసుకోగలరు.అదే భూమిని గతప్రభుత్వనాయకులుల్యాండ్ టైటింగ్ యాక్ట్‌తో లాగేసుకుంటే పంటలు ఎలా వేసుకుంటారు.గత ప్రభుత్వం లో వరి రైతులకు 84,724 మంది ధాన్యం బకాయిలు 16,7447 కోట్ల రూపాయల్లో పెండింగ్ పెడితె మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి విడత వెయ్యి కోట్లు, రెండవ విడతలో 647,47 కోట్లు చెల్లించడం జరిగింది. పుంగనూరులో పెప్పర్ మోషన్ కంపెనీ వస్తుందని అన్నారు. అవును అది ఖచ్చితంగా మా టీడీపీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కె సాధ్యం.టీడీపీ పాలనలో పుంగనూరులో నిరుద్యోగ యువతకు రానున్న రోజుల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం.మీడియా సమావేశంలో కూటమి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రధాన పార్టీల కసరత్తు...!

-మొదటిపేజీ తరువాయి

నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంటుంది.జూబ్లీహిల్స్ స్థానానికి ఉపఎన్నిక రానున్న నేపథ్యంలో? ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు పోరుకు సిద్ధమయ్యే పనిలో పడుతున్నాయి. ముఖ్యంగా ఈ సిట్టింగ్ సీటును కాపాడుకోవటం బీఆర్ఎస్ పార్టీకి అతిపెద్ద సవాల్ గా మారనుంది. ఇందుకోసం ఆ పార్టీ అధినాయకత్వం? అప్పుడే కసరత్తు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. మాగంటి గోపినాథ్ భార్యకు టికెట్ ఇవ్వటమా..? లేక మరో నాయకుడిని తెరపైకి తీసుకురావటమా అనే విషయంపై మల్లగుల్లాలు పడుతోంది. పీజేఆర్ కుమారుడైన విష్ణువర్ధన్ రెడ్డితో పాటు రావుల శ్రీధర్ రెడ్డి పేర్లు కూడా తెరపైకి వస్తున్నాయి. అన్ని కోణాల్లో పరిశీలించి? అభ్యర్థి విషయంలో నిర్ణయం తీసుకోవాలని ఆ పార్టీ అధినాయకత్వం భావిస్తోంది.ఇక అధికార కాంగ్రెస్ పార్టీలోని పలువురు నేతలు అప్పుడే ఉపఎన్నికపై రియాక్ట్ అవుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన? అజహరుద్దీన్ మరోసారి బరిలో నిలిచే అవకాశం ఉంది. ఇదే విషయంపై తాజాగా మాట్లాడిన ఆయన? రానున్న ఉప ఎన్నికలో పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా కాంగ్రెస్ పార్టీ టికెట్ తనకే వస్తుందని.. తప్పకుండా విజయం సాధిస్తానని స్పష్టం చేశారు.ఇక ఇదే టికెట్ పై మరో నేత ఫిరోజ్ ఖాన్ కూడా ఆశలు పెంచుకుంటున్నారు. అజహరుద్దీన్ కు టికెట్ రాకపోతే?. తన పేరును పరిశీలించాలని కోరుతున్నారు. ఈసారి జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని చెబుతున్నారు. వీరిద్దరే కాకుండా మరికొంత మంది నేతలు కూడా ప్రయత్నాలు చేసే చేస్తున్నట్లు తెలుస్తోంది.ఇక బీజేపీకి కూడా ఈ ఉపఎన్నిక ఛాలెంజ్ అనే చెప్పొచ్చు. గ్రేటర్ పరిధిలో ఆ పార్టీకి కార్పొరేటర్లు అధిక సంఖ్యలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో? జూబ్లీహిల్స్ లో జెండా ఎగరవేయాలని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన లంకెల దీపక్రెడ్డి మరోసారి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. వీరేకాకుండా కీర్తిరెడ్డి, డాక్టర్ పద్మ వీరపనేని పేర్లు తెరపైకి వస్తున్నాయి. ఇక బండారు దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి కూడా పోటీపై ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది.మూడు ప్రధాన పార్టీల పరిస్థితి ఇలా ఉంటే మరోవైపు ఎంఐఎం పోటీపై ఆసక్తి నెలకొంది. ఈ నియోజకవర్గంలో మైనార్టీల ఓట్లు ఎక్కువగానే ఉంటాయి. దీంతో సొంతంగా అభ్యర్థిని నిలుపుతుందా?? లేక అధికార కాంగ్రెస్ తో పొత్తుకు సిద్ధమంటుందా అనే చర్చ కూడా వినిపిస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం ఇక్కడ పోటీ చేయలేదు. మరీ ఈసారి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుం దనేది కూడా ఆసక్తికరంగా మారింది..! జూబ్లీహిల్స్ని యోజకవర్గంలో మొత్తం 3,87,206 మంది ఓటర్లు ఉన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో పోలింగ్ శాతం 47.49 నమోదైంది. ఈ నియోజకవర్గం నుంచి మాగంటి గోపీనాథ్ వరుసగా 3 పర్యాయాలు విజయం సాధించారు. 2023 ఎన్నికల్లో మాగంటి 80,549 ఓట్లు సాధించగా? సమీప కాంగ్రెస్ అభ్యర్థి అజాహరుద్దీన్కు 64,212 ఓట్లు దక్కాయి.

# డబుల్ ఇంజిన్ సర్కారు ఎలా ఉంటుందో చూపించాం

-మొదటిపేజీ తరువాయి

పోలవరం పూర్తయితే రాష్ట్రానికి నీటి సమస్య సమసిపోతుంది. 2022–23కు నీతిఆయోగ్ నివేదిక ప్రకారం రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. వైకాపా హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారు.

**అధికారంలోకి రాగానే వాటిపైనే సంతకం చేశా**


అధికారంలోకి రాగానే నాలుగు సంతకాలు పెట్టాను. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. వైకాపా హయాంలో రెవెన్యూ రికార్డులను అస్తవ్యస్థం చేశారు. వాటిని సరిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం. 213 అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం పెడుతున్నాం. విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం రూ.11,400 కోట్లు సాయం చేసింది. అమరావతిని మళ్లీ పట్టాలెక్కించాం.. పూర్తి చేస్తాం. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు కేటాయించారు. విశాఖ రైల్వే జోన్ పనులు జరుగుతున్నాయి. 'తల్లికి వందనం' హామీని పూర్తిగా నిలబెట్టుకున్నాం. అడ్మిషన్లు పూర్తయ్యాక ఒకటో తరగతి, ఇంటర్ విద్యార్థులకూ ఇస్తాం.

**12.2 శాతం వృద్ధిరేటు సాధించాం**

90 శాతం రాయితీతో డ్రిప్ పరికరాలు ఇస్తున్నాం. సౌరశక్తి ఉత్పత్తి, వినియోగంపై విస్తృత ప్రచారం చేస్తున్నాం. ఆదరణ కింద ఎస్సీలు, బీసీలకు అండగా ఉన్నాం. హంద్రీనీవాకు ఒకే ఏడాది రూ.3,800 కోట్లు ఖర్చు చేస్తున్నాం. పర్యాటకానికి పరిశ్రమ హోదా కల్పించాం. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ పేరుతో నియోజకవర్గానికో కేంద్రం ఏర్పాటు చేస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక ఆంత్రపెన్యూర్ రావాలి. అనేక కష్టాలున్నా.. 12.2 శాతం వృద్ధి రేటు సాధించాం. విజయవాడ, విశాఖ మెట్రోలకు అనుమతులు వస్తున్నాయి. మద్యం, ఇసుక విధానాలు కొత్తవి తెచ్చాం. ముందుకొచ్చిన పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తున్నాం. ఇప్పటివరకు 31 పారిశ్రామిక పాలసీలు తీసుకొచ్చాం.

**ముఠా తగాదాలు తుదముట్టించాం**

రాయలసీమలో ముఠా తగాదాలు తుదముట్టించాం. వైకాపా హయాంలో గంజాయిని పెంచి పోషించారు. మేం వచ్చాక గంజాయి పంటను పూర్తిగా నిర్మూలించాం. గంజాయి పండించినా, అమ్మినా, వాడినా కఠిన చర్యలు తప్పవు.




రాజకీయ ముసుగులో నేరాలు చేయాలంటే నావద్ద కుదరవు. మేం అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు తీర్చాం. సమస్యలు అధిగమించేలా కార్యాచరణ తయారు చేస్తున్నాం. ప్రభుత్వ నిర్ణయాలను అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో అమలు చేయాలి. కొత్త రోడ్లు వేశాం. పాడైన రోడ్లకు మరమ్మతులు చేశాం. వచ్చే మూడేళ్లలో అమరావతిని ఒక స్థాయికి తీసుకెళ్తాం. ప్రారంభోత్సవానికి మళ్లీ మూడేళ్లలో రావాలని ప్రధాని మోదీని కోరాం.

**బనకచర్లతో ఇబ్బందేం లేదు**

గోదావరి మిగులు జలాలు రెండు రాష్ట్రాలూ వాడుకోవచ్చు. ఏటా 3వేల టీఎంసీలు సముద్రంలోకి పోతున్నాయి. ఎంతగా వాడుకున్న 200 టీఎంసీలు మాత్రమే వాడుకోగలం. బనకచర్ల వద్ద ఎవరికీ ఇబ్బంది లేదు. గోదావరి జలాల వినియోగంతో 2 రాష్ట్రాలు బాగుపడతాయి. రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా మారుస్తాం. కోస్తాంధ్రను ఆక్వా కల్చర్ హబ్‌గా మారుస్తాం. ప్రజలపై ధరల భారం పడకుండా ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. అదే రోజున ఆటో డ్రైవర్లకు కూడా ఆర్థిక సాయం చేస్తాం.

**-4ను ఉద్యమ స్ఫూర్తితో తీసుకెళ్లాలి**

సమాజంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. ధనవంతుడు ఇంకా ధనికుడు అవుతున్నాడు. పేదవాడు ఇంకా పేదరికంలోకి వెళ్తున్నాడు. మనతో పుట్టినవాళ్లు ఇంకా పేదరికంలోనే ఉన్నారు. సమాజం అండతోపైకి వచ్చినవారు తిరిగి సమాజానికి ఇవ్వాలి. బిల్‌గేట్స్ తన సంపదలో 99శాతం తిరిగి సమాజానికి ఇస్తున్నారు. సరైన సమయంలో సరైన సాయం చేస్తే.. అనేక మంది పైకి వస్తారు. పీ-4ను ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నా. ఈ కార్యక్రమంలో ధనికులు, పారిశ్రామికవేత్తలు, అధికారులు భాగస్వాములు కావాలి. రూ.9.34 లక్షల విలువైన ఎంవోయూలు చేశాం. కంపెనీలు వస్తే లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. పెట్టుబడిదారులకు వివిధ రకాల రాయితీలు ఇస్తున్నాం. వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం.

**స్వర్ణాంధ్ర–2047 కోసం యంత్రాంగం సిద్ధం**

స్వర్ణాంధ్ర–2047 అమలు కోసం యంత్రాంగం సిద్ధం చేశాం. ఏపీలో ప్రస్తుతం తలసరి ఆదాయం రూ.2.6 లక్షలు ఉంది. 2047 నాటికి మన తలసరి ఆదాయం రూ.55 లక్షలు కావాలి. యోగా డేను ఘనంగా నిర్వహించుకున్నాం. ఉన్నతమైన లక్ష్యాలు పెట్టుకుంటే మన పనులు కూడా ఆ దిశగా ఉంటాయి. ఉత్తర్‌ప్రదేశ్, బిహార్ రాష్ట్రాల్లో జనాభా బాగా పెరుగుతోంది. మిగతా రాష్ట్రాల్లో పెరగడం లేదు. పిల్లలు భారం కాకూడదు.. వాళ్లను ఆస్తిగా పరిగణించాలి. ఇవాళ ఎక్కడ చూసినా చిన్న కుటుంబాలే కనిపిస్తున్నాయి. రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్ల జీఎస్‌డీపీ తగ్గింది. ఒకసారి జీఎస్‌డీపీ పెరిగితే నిరంతరం రెవెన్యూ పెరుగుతుంది. 2029 నాటికి తలసరి ఆదాయం, జీఎస్‌డీపీ బాగా పెరగాలి.

**ఇదే జోరు కొనసాగిద్దాం**

మారిన ఆహార అలవాట్లను పరిశీలించి పంటలు పండించాలి. ప్రకృతి సేద్యం ద్వారా పండించిన వాటికి మంచి ధర వస్తోంది. నియోజకవర్గాల అభివృద్ధికి ఎమ్మెల్యేలు, ఎంపీలు కృషి చేయాలి. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయుల్లో ప్రణాళికలు ఉండాలి. ప్రజాప్రతినిధులంతా పని చేయాల్సిందే.. తప్పించుకోవడం సాధ్యం కాదు. ప్రస్తుతం వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 503 సేవలు అందిస్తున్నాం. త్వరలోనే 703కి పెంచుతాం. ఇప్పుడు చేయాల్సింది హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్. ఈ ఏడాది చేసిన పనులను మరో నాలుగేళ్లు కొనసాగిద్దాం. మనిషికి తనకున్న శక్తిసామర్థ్యాలపై అనుమానం ఉంటుంది. కానీ, తెలివితేటలను ఆచరణలో పెడితేనే అద్భుతాలు జరుగుతాయి" " అని చంద్రబాబు అన్నారు.

# రంగుల పిచ్చితో మొత్తం విద్యావ్యవస్థను నాశనం చేశారు

-మొదటిపేజీ తరువాయి

కోసం కృషి చేయాలని చెప్పారు. ఉద్యోగస్థులు తలుచుకుంటే స్వర్ణాంధ్ర ఖచ్చితంగా సాధ్యం అవుతుందని అన్నారు. గత వైసీపీ పాలకుల అహంకారం, అరాచకంతో 151సీట్లు 11కే పరిమితం అయ్యాయని.. ఈ విషయాన్ని కూటమి నేతలు గుర్తుపెట్టుకోవాలని సూచించారు. రంగుల పిచ్చితో మొత్తం విద్యావ్యవస్థను వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాశనం చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'సుపరిపాలనలో తొలి అడుగు పేరిట' ఏడాది పాలనపై ఇవాళ(సోమవారం) ఏపీ సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లోకేష్ పాల్గొని మాట్లాడారు. ఐదేళ్ల పరిపాలనలో అప్పుల రాష్ట్రంగా మార్చారని మంత్రి నారా లోకేష్ మండిపడ్డారు. మొన్నటి ఎన్నికల్లో నిజంగా గెలిచింది రాష్ట్ర ప్రజలేనని తెలిపారు. వైసీపీ హయాంలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని చెప్పారు. వైసీపీ నేతలు ప్రజాసమస్యలను పట్టించుకోలేదని అన్నారు. గతంలో ప్రశ్నిస్తే లాఠీ దెబ్బలు, అరెస్టులు, వేధింపులు ఉండేవని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలు సుఖశాంతులతో ఉన్నారని చెప్పారు. నియంత పాలన నుంచి ప్రజలకు నిజమైన స్వేచ్ఛ వచ్చిందని తెలిపారు. ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా ఎక్కువ మొత్తం పింఛన్లను తాము ఇస్తున్నామని చెప్పారు. తల్లికి వందనం పేరుతో ఒకటో క్లాస్ నుంచి ఇంటర్ వరకు సాయం చేశామని తెలిపారు. ఇంకా చేయాల్సిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చాలా ఉన్నాయని ఒక్కొక్కటీ వరుసగా చేసుకుంటూ పోతున్నామని వివరించారు. అన్న క్యాంటీన్లు, ఉచిత గ్యాస్ అమలు చేస్తున్నామని వెల్లడించారు. మెగా డీఎస్సీ ద్వారా 16 వేల 347 పోస్టుల భర్తీ చేశామని ప్రకటించారు. భూములను కొట్టేయడానికి జగన్ తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని గుర్తుచేశారు. పవన్ కల్యాణ్ నాయకత్వంలో పంచాయతీలకు మంచిరోజులు వచ్చాయని చెప్పారు మంత్రి నారా లోకేష్. పొగాకు, మామిడి, మిర్చి రైతుల సమస్యలపై యుద్ధప్రాతిపదికన స్పందించామని మంత్రి నారా లోకేష్ అన్నారు. సీమలో హార్టికల్చర్, రెన్యువబుల్ ఎనర్జీ హచ్‌లు వచ్చాయని గుర్తుచేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అన్ని పనులు జరుగుతున్నాయని




వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వస్తున్నాయని తెలిపారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తోందని చెప్పుకొచ్చారు. రాజకీయాలకు అతీతంగా విద్యాశాఖ ఉండాలని సూచించారు. గతంలో పుస్తకాల దగ్గర నుంచి అన్నింటిపైనా జగన్ బొమ్మలు ఉండేవని ఎద్దేవా చేశారు. రంగుల పిచ్చితో మొత్తం విద్యావ్యవస్థను నాశనం చేశారని ఫైర్ అయ్యారు. తాము అధికారంలోకి వచ్చాక విద్యార్థులకు సన్నబియ్యం పెడుతున్నామని తెలిపారు. చిక్కీల దగ్గర నుంచి పుస్తకాల వరకు ఎక్కడా తమ ఫొటోలు లేవని స్పష్టం చేశారు. 9,800 పాఠశాలల్లో వన్ క్లాస్ వన్ టీచర్ విధానం తీసుకువచ్చామని తెలిపారు. ఉద్యోగుల కోసం జీవో 117 రద్దు చేశామని పేర్కొన్నారు మంత్రి నారా లోకేష్.ఏడాది పాలనలో అన్నీ సాధించామని తాము కాలర్ ఎగరేసి తిరగట్లేదని మంత్రి నారా లోకేష్ చెప్పారు. ఇంకా చేయాల్సింది ఎంతో ఉందనే పట్టుదలతోనే ముందుకు వెళు తున్నామని అన్నారు. ఏడాది పాలనలో ఏం చేశారని ప్రశ్నించే వారికి మెజారిటీ హామీలు అమలు చేసి చూపామని గర్వంగా చెప్పగలమని.. ప్రజల్లో చిరునవ్వు తీసుకొచ్చామని చెప్పారు. జూన్ 4వ తేదీ ప్రజలు విజయం సాధించి ఏపీ చరిత్ర తిరగరాసిన రోజు అని గుర్తుచేశారు. గత ఐదేళ్ల విధ్వంస పాలనకు విముక్తి కలిగిన రోజు అని తెలిపారు. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తూ అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధికి కృషి చేస్తున్నామని వెల్లడించారు మంత్రి నారా లోకేష్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ పరుగులు పెడుతోందని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. ఐదేళ్లలో సాధించలేనిది ఏడాదిలోనే సాధించి చూపామని అన్నారు. ఉద్యోగులే ప్రభుత్వానికి గుండెకాయ అని అభివర్ణించారు. ప్రజలకు చేరువగా వెళ్లి సేవలందించాలని కోరారు. దేవుడు కూడా అన్ని సమస్యలు తీర్చలేరని చెప్పారు. అవకాశం ఉన్నంత వరకూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం పెట్టిపోయిన బకాయిలను కూడా త్వరగా చెల్లిస్తున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తే బాధ్యత నాయకులదే

**హైదరాబాద్:** జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. "రాజ్యాంగ పరిరక్షణకు జై సంవిధాన్ కార్యక్రమంపై అవగాహన పెంచాలి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉంది. సీనియర్లు, జూనియర్లు సమన్వయంతో కలిసి పనిచేయాలి"అని సూచించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై తీర్పు రిజర్వ్

-మొదటిపేజీ తరువాయి

ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామన్న ప్రభుత్వం.. ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదని అడిగింది. దీనికి ప్రభుత్వం సమాధానమిస్తూ.. సమయం కావాలని కోరింది. అయితే ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎన్నికల కమిషన్ కూడా కోర్టుకు విన్నవించింది. ప్రభుత్వం తమ ప్రక్రియ పూర్తి చేస్తే తాము ఎన్నికల నిర్వహణకు ముందుకెళతామని ఈసీ స్పష్టం చేసింది. ఈ మేరకు వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. కాగా, 2024 ఫిబ్రవరి 1వ తేదీ నాటికి తెలంగాణ సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసింది. దాంతో ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలని నిబంధనను గుర్తు చేస్తూ పలువురు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఎన్నికలైనా పెట్టండి.. లేదా పాత సర్పంచ్‌లనే కొనసాగించండి అని పిటిషనర్లు వాదనలు వినిపించారు. పిటిషనర్లలో కొంతమంది పౌరులతో పాటు ప్రజాప్రతినిధులు ఉన్నట్లు సమాచారం.

## మండలంలో విద్యా మిషన్ కిట్ల పంపిణీ..



**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 23:** వీకోట మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఈరోజు విద్యా మిషన్ కిడ్స్ కు సంబంధించిన అచ్చు బుక్కులు బ్యాగులు నోట్బుక్లు తదితరాలు ప్రతి పాఠశాలలోనూ విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మరియు ప్రస్తుత అధికార పార్టీ నాయకులు సర్పంచులు ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతు భరోసా విజయోత్సవ సభ

-మొదటిపేజీ తరువాయి

సూచించారు.

**రైతు భరోసా విజయోత్సవ సభ**

కాంగ్రెస్ సర్కార్ మరో సభకు సిద్ధమైంది. తెలంగాణ వ్యాప్తంగా రైతులకు అందించిన రైతు భరోసాపై.. ప్రభుత్వ విజయాన్ని ప్రజల మధ్య పంచుకునేందుకు మంగళవారం సాయంత్రం హైదరాబాద్ సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో "రైతు భరోసా విజయోత్సవ సభ" నిర్వహించనున్నట్టు వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సభ ఏర్పాట్లను మంత్రి తుమ్మల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు పాల్గొననున్నారని మంత్రి తుమ్మల తెలిపారు.ఈసభకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి రైతుభరోసా లబ్ధిదారులు హాజరుకాబోతున్నారు. రైతుల ఉత్సాహాన్ని ప్రోత్సహించేందుకు, వారి సంతోషాన్ని పంచుకునేందుకు ఈ సభను "రైతు నేస్తం వేదిక"గా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. రైతుల సాగు కార్యకలాపాలకు తొలకరిలో ముందుగానే భరోసా ఇచ్చిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. కేవలం 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్ల మేర నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని వెల్లడించారు. ఇది రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు.మరోవైపు, గతంలో కాంగ్రెస్ నేత మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో దేశవ్యాప్తంగా రైతులకు రూ.70 వేల కోట్ల రుణమాఫీ చేసి అండగా నిలిచారన్నారు. అదే దారిలో ప్రస్తుతం తెలంగాణలో 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ వర్తించిందని మంత్రి తెలిపారు.సభ సందర్భంగా ఎలాంటి అవాంతరాలు కలగకుండా చూసేందుకు విద్యుత్, త్రాగునీరు, షామియానాలు, సీటింగ్ కెపాసిటీ, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై సమగ్ర సమీక్ష జరిగింది. సంబంధిత శాఖల అధికారులతో కలిసి స్పష్టమైన సూచనలు చేసినట్టు మంత్రి తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఆదేశించారు.

## బీఆర్ఎస్ పథకాలను అటకెక్కించారు..

-మొదటిపేజీ తరువాయి

అన్నట్లు కాంగ్రెస్ పరిస్థితి ఉందని అన్నారు. సన్నాలకు బోనస్ బంద్..ఇందిరమ్మ ఆత్మీయ భరోసా బంద్.. గ్యాస్ బండకు రాయితీ బంద్.. రాజీవ్ యువ వికాసం అమలు కాకముందే బంద్.. బీఆర్ఎస్ ప్రారంభించిన గొర్రెల పంపిణీ మొత్తానికే ప్రభుత్వం బంద్ చేసిందని హరీష్ రావు ఆరోపించారు.

**అన్ని పథకాలు బంద్ అయ్యాయి..**

ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ పాలనలో అన్ని పథకాలు బంద్ అయ్యాయని, మేనిఫెస్టోలో ఊదరగొట్టిన హామీల అమలు సీఎం రేవంత్ రెడ్డి గాలికి వదిలేశారని హరీష్ రావు విమర్శించారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటితే చేతలు గడప దాటవని.. ప్రజలను నమ్మించడం, నయవంచన చేయడంలో కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అని అన్నారు. పాలన అంటే ప్రతిపక్షాల మీద కక్ష సాధింపు తీర్చుకోవడం కాదని.. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో గొర్రెల పంపిణీ చేస్తామని అభయ హస్తం మేనిఫెస్టోలో ఊదరగొట్టారని.. గొర్రెల పంపిణీ దేవుడెరుగు, కట్టిన డిడి పైసలు కూడా వాపస్ ఇవ్వలేని దుస్థితి నెలకుందని తీవ్రస్థాయిలో విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు విని విని విసిగి పోయిన యాదవ, కురుమ సోదరులు గాంధీ భవన్‌కు గొర్రెలు తోలుకొని వచ్చి.. నిరసన తెలియచేసారని అన్నారు. మోసాన్ని గుర్తించి, అన్ని వర్గాల ప్రజలు ఏకమై గాంధీ భవన్‌కు పోటెత్తకముందే ప్రభుత్వం కళ్ళు తెరవాలన్నారు. చెప్పిన గ్యారెంటీలు, ఇచ్చిన హామీలు ఇకనైనా అమలు చేయకుంటే ప్రజల నుండి తిరుగుబాటు తప్పదని హరీష్ రావు అన్నారు.

**పంచాయతీ నిధులు విడుదల చేయాలి..**

కాగా మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు పెండింగ్ బిల్లుల చెల్లింపుతో పాటు పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని మంత్రి సీతక్కకు ఆదివారం హరీశ్‌రావు లేఖ రాశారు. గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోవడం వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోయి, పారిశుధ్యం పడకేసిందని తెలిపారు. చేసిన పనులకు బిల్లులు రాక మాజీ సర్పంచ్‌లు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ఆ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 2019లో బీఆర్ఎస్ ప్రభుత్వం 9,350 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించిందని, వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరారు. వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలని, పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో గిరిజన బాలిక ఐశ్వర్య (18) మృతి

**సత్యవేదు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 23:**



రోడ్డు ప్రమాదంలో పన్నూరు సబ్స్టేషన్ గిరిజన వాడకు చెందిన 18 ఏళ్ల గిరిజన బాలిక ఐశ్వర్య మృతి చెందింది. మృతురాలి బంధువులు చెప్పిన సమాచారం మేరకు మామిడి పంట కోయడానికి ట్రాక్టర్లో ప్రయాణిస్తుండగా అంబికాపురం-ఎంజి నగర్ రోడ్డులో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. మామిడి పంట కోతకు పదిమంది కూలీలతో కలిసి మృతురాలు ఐశ్వర్య ట్రాక్టర్లో కూర్చుని ప్రయాణిస్తుండగా ఎదురుగా వచ్చే టిప్పర్ వాహనం అతివేగంగా రావడంతో ప్రమాదాన్ని తప్పించడంలో డ్రైవర్ ట్రాక్టర్ను పక్కకు మళ్ళించడంతో ట్రాక్టర్లో కూర్చున్న కూలీలు కింద పడడంతో ఐశ్వర్యకు బలంగా గాయ పడ్డది. వెంటనే సత్యవేడు ప్రభుత్వ హాస్పిటల్‌కు క్షతగాత్రురాలు ఐశ్వర్యను తరలించిన ప్పటికీ సమయం విషమించడంతో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం తెలుసుకున్న సీపీఎం నాయకులు మెలుగు రమేష్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రానికి చేరుకుని మృతురాలు ఐశ్వర్య పార్థివ దేహాన్ని సందర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఎలాంటి భద్రత చర్యలు చేపట్ట కుండా మామిడి కోత పనులకు కార్మికులను వాహనాలలో తరలిస్తూ గిరిజన బాలిక ఐశ్వర్య మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం మృతురాలు కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. దీనిపై మరింత స్పష్టతరావాల్సి ఉంది. ఇప్పటికే ఎస్సై రామస్వామి ఈ ప్రమాదం పై విచారణ విచారణ చేపడుతున్నారు.

## కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలంటూ వైసిపి నాయకుల ర్యాలీ



**గంగవరం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 23:** పలమనేరు నియోజక వర్గంలో గంగవరం మండలం వైయస్సార్ విగ్రహంవద్ద నుండి ర్యాలీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీని వెంటనే అమలుచేయాలంటూ వైసీపీనాయకులు. కార్యకర్తలు నినాదాలు .22.కార్లతో 150 బై మందియువతతో చిత్తూరు కలెక్టరేట్ కెళ్ళి వినతి పత్రం అందిస్తున్నామని స్టేట్ సెక్రటరీ కిషోర్ తెలిపారు. మాజీ గంగమ్మ గుడి చైర్మన్ నరేష్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వము వచ్చి సంవత్సరం రోజులు అయింది.కూటమి ప్రభుత్వం అనేక రకాలుగా హామీలు ఇచ్చారు. అది మేము వైఎస్ఆర్సిపి ధర్నాలు చేపడితే తల్లికి వందనం పేరుతో కొంతమందికి తల్లులకు అకౌంట్లో డబ్బులు వేశారు. కొంత మందికి వేయలేదు. 10. లక్షల ఉద్యోగాల ఇస్తామని సీటఎక్కేశారు. అయితే ఇప్పుడు సంవత్సరం కాలమయ్యింది. రెండు లక్షల ఉద్యోగాలుఇచ్చిండాలా మీరు ఇచ్చారా ఫీజు రీమెన్స్ మెంట్ అధికారంలోకి వస్తేనే యువతకు ఇస్తామన్నారు. కానీఇవ్వలేదు ఒకవేళ ఉద్యోగంగానీ ఇవ్వలేని పరిస్థితిలో నిరుద్యోగ వృత్తి కింద 3000. వేల రూపాయలు ఇస్తామని చెప్పారు కానీ ఇవ్వలేదు స్కిల్ డెవలప్మెంట్ చేత కన్వర్ట్ చేశామని చెప్తున్నారు. 3000రూపాయలు నిరుద్యోగ వృత్తి ఇవ్వాలనిమా వైయస్ఆర్సీపీ డిమాండు. జిల్లా కలెక్టరేట్ కార్యాన్ని ముట్టడిస్తున్నాము అదిగాని కుదరకపోతే. కాంసెన్సీ లెవెల్లో ధర్నాలు చేస్తాం మండలం లెవెల్‌లో ధర్నాలు చేస్తాము ఒక్క హామీ నెరవేర్చక పోయినా కూడా రోడ్డుపైన బయటయించి మీరు హామీలు నెరవేర్చేంతవరకు విద్యార్థి వెంట యువత వెంట ఉంటామ ని వైయస్ఆర్ సీపీ నాయకులు తెలుపుతున్నారు.

# అతిపెద్ద బంగారు కొండ మన ఇండియానే

పుత్తడి ప్రపంచం మొత్తాన్ని బొమ్మాడిస్తోంది. ఎస్.. దేశాల భవిష్యత్తును సైతం డిక్టేట్ చేసేంత సత్తా ఉంది బంగారానికి. తమ దగ్గరుండే బంగారం నిల్వల్ని చూపెట్టి.. తిరుగులేని పవర్‌సెంటర్స్‌గా చెలామణీ ఔతాయి కొన్ని దేశాలు. టాప్‌టెన్ గోల్డెన్ కంట్రీస్ లిస్ట్ తీస్తే.. అందులో నేనే నంబర్ వన్ అంటూ కాలరెగరేస్తుంది అమెరికా. ప్రపంచంలోనే అత్యధికంగా 8 వేల 133 టన్నుల బంగారం అమెరికా దగ్గరే మూలుగుతోంది. తర్వాతి నాలుగు స్థానాలు జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్, రష్యావి. పుత్తడి నిల్వల్లో ప్రపంచంలో ఎనిమిదో స్థానంలో ఉంది ఇండియా. 25 వేల టన్నుల బంగారానికి ఒరిజినల్ కేరాఫ్ హమారా ఇండియా. ఎస్.. మన దేశంలోని ఇళ్లు, గుళ్లలో ఉండే పసిడి దాదాపు రెండున్న కోట్ల కిలోలు. దీని విలువ అక్షరాలా 200 లక్షల కోట్ల రూపాయలు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మన జీడీపీ అంచనాల్లో ఇది 56 శాతం. పాకిస్తాన్ ఎకానమీ కంటే ఆరు రెట్లు ఎక్కువ. అంతే కాదు.. ప్రపంచంలోని ప్రైవేట్ గోల్డ్ నిల్వల్లో 14 శాతం వాటా భారతదేశానిదే. ఈ లెక్కన గ్లోబల్‌గా అతిపెద్ద బంగారు కొండ మన ఇండియానే. ఇందులో ఐతే నో మోర్ డౌట్స్. 2020 నుంచి బంగారం ధరలు రాకెట్ వేగంతో పెరిగి దాదాపు రెట్టింపయ్యాయి. ఏడాది కాలంగా ఐతే.. పుత్తడి ధర ముట్టుకుంటే భగ్గుమంటోంది. పదిగ్రాముల పసిడి ధర లక్షకు అటూఇటూ అనగానే మిడిల్ క్లాసోడి గుండెలు గుభేల్ మంటున్నాయి. దిగువ మధ్యతరగతి మనిషైతే బంగారం షాపుల వైపే చూడ్డం మానేశాడు. ఫంక్షన్లు, పార్టీలైతే తప్ప తులమో అరతులమో కొనుక్కుని సర్దుకుంటున్నాడు. అంత మాత్రం చేత.. మన దేశమేం గోల్డు విషయంలో గొడ్డుపో



లేదు. ధరలు రికార్డులు బద్దలుకొడుతున్నా కొనుగోళ్లు మాత్రం కోటలు దాటుతూనే ఉన్నాయి. గత ఏడాది ఇండియాలో బంగారం డిమాండ్ ఏకంగా 782 టన్నులకు చేరింది. కరోనా ముందటి యావరేజ్ కంటే ఇది 15 శాతం ఎక్కువ. ఆర్నమెంట్ బంగారం డిమాండ్ కాస్త మందగించినా.. బంగారం కడ్డీలు, కాయిన్లలో పెట్టుబడులు అమాంతం పెరిగాయి. కస్టమ్స్ డ్యూటీ 15శాతం నుంచి 6శాతానికి తగ్గడంతో బంగారం రిటైల్ ఇన్వెస్ట్‌మెంట్లు ఘనంగా పెరిగాయి. కన్జ్యూమర్ల ఉత్సాహం ఇదే రేంజ్‌లో కొనసాగితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మన దేశంలో బంగారం డిమాండ్ 725 టన్నులకు చేరుతుందన్నది యూబీఎస్ అంచనా. 2026 తర్వాత నెమ్మదించినా గోల్డ్ డిమాండ్ 800 టన్నుల దగ్గర స్థిరపడే ఛాన్సుంది. సో.. ప్రస్తుతం ఇండియాలో దాచిన బంగారం 25 వేల టన్నులు. ఏటా సగటున 8 వేల టన్నులు యాడవుతుంటే.. మన దేశపు బంగారం నిల్వలు ఏ స్థాయిలో పెరుగుతాయో ఊహలకే అందేలా లేదు. యూబీఎస్ అంచనా ప్రకారం.. ఇళ్లలో ఉన్న బంగారంలో 2 శాతం కంటే తక్కువ మాత్రమే తనఖా కోసం గృహస్థులు బైటికి తీస్తున్నారు. మిగతాదంతా బీరువాల్లోనో బంకర్లలోనో రహస్య భాండాగారాల్లోనో దాక్కునే ఉంది. అలా నక్కిన కనకాన్ని బైటికి తీసే ప్రయత్నాల్లో భాగంగా బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు గోల్డు లోన్లపై వడ్డీ రేట్లు తగ్గించినా లాభం లేకుండా పోతోంది. ఎందుకంటే%౫% భారతీయులకు బంగారంతో ముడిబడ్డ అంత గట్టిది. మనోళ్లు బంగారాన్ని కేవలం ఆస్తిగా కాదు.. ప్రతిష్టగా భావిస్తారు. పసిడి ఆభరణాల తో ఉండే ఎమోషనల్ అటాచ్‌మెంట్ కారణంగా దాన్ని అంత ఈజీగా తనఖా పెట్టరు.. తెగనమ్ముకోరు. బంగారాన్ని బంగారంగా ఉంచుకోడానికే ఇష్టపడతారు. ఇటువంటి భావోద్వేగాల వల్లే గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్, సావరిన్ గోల్డ్ బాండ్స్ లాంటివన్నీ పెద్దగా సక్సెస్ కావడం లేదు. ఇండియాలో బంగారం నిల్వలు భారీగా పెరుగుతున్నప్పటికీ.. దీన్ని సరిగ్గా లెక్కగట్టే మానిటైజేషన్ వ్యవస్థ మన దగ్గర లేదు. కానీ.. గత నిల్వలను, తాజా కొనుగోళ్లను కలుపుకుని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ఎప్పటికప్పుడు మన పసిడి ఖజానా సైజును కాలిక్యులేట్ చేస్తూనే ఉంది. సో.. పాతిక వేల టన్నుల బంగారం పేరుకు మనోళ్లదే ఐనా.. అది పూర్తిగా వ్యక్తిగతం. దీన్ని జాతీయ సంపదగా చెప్పుకునే అవకాశమే లేదు. ఆ మాటకొస్తే 200 లక్షల కోట్ల విలువైన ఈ పసిడి భాండాగారం ఎందుకూ

# ప్రపంచం నెత్తిన పిడుగు వేసిన ఇరాన్..

ఇరాన్ అన్నంత పనీ చేసింది. భారత్‌తో సహా ప్రపంచ దేశాల నెత్తిన పిడుగు వేసింది. గత కొద్ది రోజులుగా హార్ముజ్ జలసంధిని మూసివేస్తామని బెదిరిస్తున్న ఇరాన్.. అన్నంత పనీ చేసింది. హార్ముజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు స్పష్టం చేసింది. హార్ముజ్ జలసంధి మూసివేతకు ఆ దేశ పార్లమెంట్ ఆమోద ముద్ర వేయడంతో ఇరాన్ ఈ నిర్ణయం తీసుకుంది. ఇరాన్ అన్నంత పనీ చేసింది. భారత్‌తో సహా ప్రపంచ దేశాల నెత్తిన పిడుగు వేసింది. గత కొద్ది రోజులుగా హార్ముజ్ జలసంధిని మూసివేస్తామని బెదిరిస్తున్న ఇరాన్.. అన్నంత పనీ చేసింది. హార్ముజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు స్పష్టం చేసింది. హార్ముజ్ జలసంధి మూసివేతకు ఆ దేశ పార్లమెంట్ ఆమోద ముద్ర వేయడంతో ఇరాన్ ఈ నిర్ణయం తీసుకుంది. అమెరికా దాడుల తర్వాత ఓపిక నశించిన ఇరాన్ ఇక హార్ముజ్ జలసంధి మూసివేతే లక్ష్యంగా పావులు కదిపింది. దీనికనుగుణంగా పార్లమెంట్ ద్వారా ఆమోద ముద్ర వేయించుకున్న ఇరాన్.. ప్రపంచ దేశాలకు ఎంతో కీలకమైన ఆ జలసంధిని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యే అవకాశముంది. ఇరాన్ నిర్ణయం, ముడి చమురు ధరల పెరుగుదలకు దారితీయనుంది. హార్ముజ్ జలసంధి ద్వారా ప్రపంచానికి 20 శాతం ముడి చమురు సరఫరా అవుతుంది. క్రూడాయిల్, గ్యాస్ దిగుమతులపై ఆధారపడ్డ భారత్ లాంటి దేశాలపై ఇరాన్ తీసుకున్న నిర్ణయం తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. నిత్యం హార్ముజ్ జలసంధి ద్వారా భారత్‌కు చేరే ముడి చమురు సుమారు 15 లక్షల బ్యారెళ్లు. ఈ రవాణా ఆగిపోయిందంటే.. రోజుకు 10 నుంచి 12 కోట్ల లీటర్ల పెట్రోలు ఉత్పత్తి నిలిచిపోనుంది. అయితే భారత్ ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తోంది. అమెరికా, రష్యాల నుంచి చమురు దిగుమతి పెంచేందుకు



అడుగులు వేస్తోంది. ఇరాన్ నిర్ణయంతో ప్రపంచ దేశాలు క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనే అవకాశాలే ఎక్కువ..! ఇతర ఆసియా దేశాల మాదిరిగానే, భారతదేశం తన చమురు అవసరాలలో ఎక్కువ భాగాన్ని మధ్యప్రాచ్య దేశాల నుండి దిగుమతి చేసుకుంటుంది. భారతదేశ చమురు, గ్యాస్‌లో దాదాపు 50 శాతం హార్ముజ్ జలసంధి నుండి వస్తుంది. భారతదేశం తన ఫాచీ+లో 40 శాతం ఖతార్ నుండి, 10 శాతం ఇతర గల్ఫ్ దేశాల నుండి దిగుమతి చేసుకుంటుంది. చమురు గురించి చెప్పాలంటే, భారతదేశం 21 శాతం ఇరాక్ నుండి మిగిలినది ఇతర గల్ఫ్ దేశాల నుండి దిగుమతి చేసుకుంటుంది. ఇరాన్ ఈ మార్గాన్ని మూసివేస్తే, భారతదేశంలో చమురు ధరలు ఆకాశాన్నంటు తాయన్న ఆందోళనలు మొదలయ్యాయి. అలాగే, భారతదేశం నుండి గల్ఫ్ దేశాలకు ఎగుమతి చేసే వస్తువులు కూడా ఎక్కువ దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఇది ఎగుమతి ఖర్చును పెంచుతుంది.

# కీలక భాగస్వామ్యం నెలకొల్పిన రాహుల్, పంత్

అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీ తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో భారత బ్యాటర్లు క్రీజులో పాతుకుపోయారు. దాంతో, జట్టు ఆధిక్యం 150 పరుగులు దాటింది. నాలుగో రోజు తొలి సెషన్‌లో ఇంగ్లండ్ పేసర్లను దీటుగా ఎదుర్కొన్న కేఎల్ రాహుల్(72 నాటౌట్) అర్ధ శతకంతో కదం తొక్కగా.. వైస్ కెప్టెన్ రిషభ్ పంత్(31 నాటౌట్) తన సహజ శైలికి విరుద్ధంగా సంయమనంతో ఆడుతున్నాడు. వీళ్లిద్దరూ నాలుగో వికెట్‌కు విలువైన 61 రన్స్ జోడించారు. దాంతో, లంచ్ టైమ్‌కు 153 రన్స్ కొట్టిన టీమిండియా తమ ఆధిక్యాన్ని 159కి పెంచుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్‌ను ఆలౌట్ చేసి స్వల్ప ఆధిక్యం సాధించిన టీమిండియా.. మ్యాచ్‌పై పట్టుబిగేంచే దిశగా సాగుతోంది. ఓవర్‌నైట్ స్కోర్ 90/2తో నాలుగో రోజు బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆదిలోనే కార్సే షాకిచ్చాడు. ఫామ్‌లో ఉన్న శుభ్‌మన్ గిల్(8)ను బౌల్డ్ చేసి ఇంగ్లండ్‌కు బ్రేకిచ్చాడు. కానీ, ఆ తర్వాత వచ్చిన రిషభ్ పంత్ (31 నాటౌట్) వచ్చిరాగానే బాదకుండా క్రీజులో కుదురుకోవడానికి ప్రాధాన్యమిచ్చాడు. అయితే అతడికి కార్సే ఓవర్లో లైఫ్ లభించింది. అనంతరం టంగ్ ఓవర్లో రాహుల్ స్లిప్‌లో కట్ షాట్ ఆడగా.. అక్కడే కాచుకొని ఉన్న హ్యారీ బ్రూక్ క్యాచ్ అందుకోలేకపోయాడు. స్టోక్స్ టీమ్ ఎంత ప్రయత్నించినా సరే రాహుల్, పంత్ వికెట్ ఇవ్వలేదు. నింపాదిగా ఆడిన వీళ్లు జట్టు ఆధిక్యాన్ని 159కి పెంచారు.



తొలి ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్ గిల్(147), పంత్(138), యశస్వీ జైస్వాల్(101) ఇంగ్లండ్ బౌలింగ్ దళాన్ని ఉతికారేస్తూ సెంచరీలతో చెలరేగగా టీమిండియా 471 రన్స్ కొట్టింది. అనంతరం జస్ప్రీత్ బుమ్రా ధాటికి ఆతిథ్య జట్టు 465 పరుగులకు ఆలౌటయ్యింది. ఆ జట్టులో ఓలీ పోప్(106), హ్యారీ బ్రూక్ (99), బెన్ డకెట్(62)లు రాణించారు.

# బెంగళూరు తొక్కిసలాట.. ఐపీఎల్ విజయోత్సవాలపై బీసీసీఐ కఠిన నిబంధనలు

బెంగళూరులో ఆర్సీబీ విజయోత్సవ వేడుకలో తొక్కిసలాట ఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 50 మందికిపైగా గాయపడ్డారు. ఈ ఘటన నేపథ్యంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా కఠిన నిబంధనలు తీసుకొచ్చింది. ఐపీఎల్ విజేతలు సెలబ్రేషన్స్‌కు తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనలను రూపొందించింది. ఈ విషయాన్ని బోర్డు సెక్రెటరీ దేవజిత్ సైకియా వెల్లడించారు. తొక్కిసలాట ఘటనను బీసీసీఐ తీవ్రంగా పరిగణిస్తోందని వెల్లడించారు.

టైటిల్ గెలిచిన 3 నుంచి 4 రోజుల తర్వాతే సెలబ్రేషన్స్ చేసుకోవాలి

ఏదైనా వేడుకను నిర్వహించడానికి ముందు జట్లు బీసీసీఐ నుంచి తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలి బోర్డు నుంచి ముందస్తు లిఖిత పూర్వకమైన అనుమతి లేకుండా ఈవెంట్‌లను నిర్వహించకూడదు నాలుగు అంచెల భద్రత తప్పనిసరి అన్ని వేదికల వద్ద, రవాణా సమయంలో మల్టీ లేయర్డ్ సెక్యూరిటీ ఉండాలి జిల్లా పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక అధికారుల నుంచి అనుమతి పొందాలి ఈవెంట్ షెడ్యూల్ అంతటా ఆటగాళ్లకు, సిబ్బందికి రక్షణ కల్పించాలి ఎయిర్‌పోర్టు నుంచి ఈవెంట్ వేదిక వరకు భద్రత ఉండాలి వేడుకలు చట్టబద్ధంగా,సురక్షితంగా కొనసాగడానికి పౌర, చట్టాన్ని



అమలు చేసే సంస్థలు అనుమతి ఇవ్వాలి

## స్పోర్ట్స్

### నమ్మశక్యంకాని రీతిలో మ్యాచ్‌ను గెలిపించిన వరుణ్ చక్రవర్తి.. భావోద్వేగానికి లోనైన అశ్విన్



తమిళనాడు ప్రీమియర్ లీగ్‌లో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి బ్యాటర్‌గా చెలరేగిపోయాడు. లక్ష్య ఛేదనలో చివరి 2 బంతుల్లో 7 పరుగులు అవసరమైన ప్పుడు.. వరుసగా సిక్సర్, బౌండరీ కొట్టి తన జట్టును గెలిపించాడు. వరుణ్ మ్యాచ్‌ను గెలిపించాక, అతని జట్టు కెప్టెన్, టీమిండియా దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తీవ్రమైన భావోద్వేగానికి లోనయ్యాడు. కాసేపు తల వంచుకొని అలాగే ఉండిపోయాడు. అనంతరం వరుణ్‌ను అభినందించేందుకు గ్రౌండ్‌లోకి వచ్చాడు. ఈ మొత్తం తంతుకు సంబంధించిన వీడియో సోషల్‌మీడియాలో వైరలవుతుంది. పూర్తి వివరాల్లోకి వెళితే.. తమిళనాడు ప్రీమియర్ లీగ్ 2025లో భాగంగా దిండిగుల్ డ్రాగన్స్, సేలమ్ స్పార్టన్స్ జట్లు నిన్న (జూన్ 22) తలపడ్డాయి. ఈ లీగ్‌లో రవిచంద్రన్ అశ్విన్ దిండిగుల్ డ్రాగన్స్‌కు సారథ్యం వహిస్తుండగా.. వరుణ్ చక్రవర్తి ఆ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన స్పార్టన్స్.. నిధీశ్ రాజగోపాల్ (47 బంతుల్లో 74) చెలరేగడంతో నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. స్పార్టన్స్ ఇన్నింగ్స్‌లో రాజేంద్రన్ (35), సన్నీ సంధు (25) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. స్పార్టన్స్‌ను అశ్విన్ అద్భుతమైన బౌలింగ్‌తో దెబ్బకొట్టాడు. అశ్విన్ తన కోటా 4 ఓవర్లలో 3 వికెట్లు తీసి కేవలం? 22 పరుగులు మాత్రమే ఇచ్చాడు. సందీప్ వారియర్, కార్తీక్ శరణ్, వరుణ్ చక్రవర్తి తలో వికెట్ తీశారు. అనంతరం లక్ష్య ఛేదనలో డ్రాగన్స్‌ను అశ్విన్ మెరుపు ఆరంభాన్ని ఇచ్చాడు. ఈ లీగ్‌లో ఆది నుంచి ఓపెనర్‌గా బరిలోకి దిగుతున్న అశ్విన్ నిన్నటి మ్యాచ్‌లో 14 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 36 పరుగులు చేశాడు. అశ్విన్ ఔటయ్యాక కాస్త తడబడిన డ్రాగన్స్‌ను శివమ్ సింగ్ (34), జయంత్ (25), హన్నీ సైనీ (35), విమల్ కుమార్ (24) ఓ మోస్తరు ఇన్నింగ్స్‌లతో ఆదుకున్నారు. వికెట్లు పడుతున్నా వీరు డ్రాగన్స్‌ను గెలుపు ట్రాక్‌లోనే ఉంచారు. తొమ్మిదో స్థానంలో వరుణ్ చక్రవర్తి బ్యాటింగ్‌కు దిగే సమయానికి డ్రాగన్స? గెలుపుకు 11 బంతుల్లో 20 పరుగులు అవసరంగా ఉన్నాయి. ఈ దశలో బ్యాట్‌కు పని చెప్పిన వరుణ్, నమ్మశ్యంకాని రీతిలో 5 బంతుల్లో 13 పరుగులు చేసి తన జట్టును గెలిపించాడు. చివరి 2 బంతుల్లో 7 పరుగులు అవసరమైన తరుణంలో వరుణ్ వరుసగా సిక్సర్, బౌండరీ కొట్టి గెలిపించిన వైనం మ్యాచ్ మొత్తానికే హైలైట్‌గా నిలిచింది. తొలుత బంతితో, ఆ తర్వాత బ్యాట్‌తో ఇరగదీసిన అశ్విన్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143